## 47. సంతానము కలిగిన వారిని అభినందిచు విధానము మరియు దాని జవాబు

١٤٥- (بَارَكَ اللهُ لَكَ فِي الْمَوْهُوبِ لَكَ، وَشَكَرْتَ الْوَاهِبَ، وَبَلَغَ أَشُدَّهُ، وَرُزِقْتَ بِرَّهُ).

**145.** బారకల్లాహు లక ఫిల్ మౌహూబి లక, వ షకర్త అల్వాహిబ,

**వ బలగ అషుద్దహు, వరుజిక్త బిర్రహూ.**[1]

“అల్లాహ్ ఈ పిల్లవానిలో నీ కోసం శుభాలు ప్రసాదించు గాక, నీకు ప్రసాదించిన వానికి నీవు కృతజ్ఞతలు చెల్లిస్తూ ఉందువు గాక, ఈ పిల్లవాడు యౌవన దశకు చేరుకొనుగాక, అతని సద్వర్తన వలన నీకు లాభం చేకూరు గాక.” అందుకు బదులుగా, ఎవరి కొరకైతే ఈ దుఆ చేయబడినదో వారు ఇలా పలకాలి.

وَيَرُدُّ عَلَيْهِ الْمُهَنَّأُ فَيَقُولُ: (بَارَكَ اللهُ لَكَ وَبَارَكَ عَلَيْكَ، وَجَزَاكَ اللهُ خَيْرًا، وَرَزَقَكَ اللهُ مِثْلَهُ، وَأَجْزَلَ ثَوَابَكَ).

**బారకల్లాహు లక వ బారక అలైక, వజజాకల్లాహు ఖైరన్, వరజకకల్లాహు మిస్లహు వ అజ్జిల సవాబక.**[2]

“అల్లాహ్ నీకు శుభాలను ప్రసాదించుగాక, నీపై శుభాలను వర్షింపజేయుగాక, నీకు ఉత్తమ ప్రతిఫలాన్ని ఇవ్వుగాక, నీకు ఇలాంటి శిశువునే ప్రసాదించుగాక, మరియు నీ పుణ్యాన్ని హెచ్చించుగాక.”

---

1. అల్ హసన్ అల్ బస్రీ వాక్కులనుండి ప్రస్తావించబడింది: చూడుము ఇబ్నుల్ ఖయ్యిమ్ యొక్క తుహ్ఫతుల్ మౌలూద్ పుట 20 మరియు ఆయన అల్ అఫ్సత్‌లో ఇబ్నుల్ ముంజిర్ తో బలపరిచాడు.

2. దీనిని అన్నవవీ అల్ అజ్కార్ పుట 349లో ప్రస్తావించారు మరియు చూడుము: సహీహ్ అల్ అజ్కార్ అన్నవవీ యొక్క సలీం అల్ హిలాలీ 2/713 నుండి మరియు పూర్తి వివరణ కొరకు లేఖకుని పుస్తకము జిక్ర్ వ దుఆ వ అల్ ఇలాజ్ బిర్రుఖా 1/416లో ఉన్నది.